క్లుప్తంగా

బీజేపీ ప్రతినిధికి సన్మానం



నిజామాబాద్‌నాగారం : జిల్లాలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.ఆర్ శివప్రసాద్‌ను నాంపల్లిలో జరిగిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లార్ ఎంపీ మునిస్వామి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహా సంపర్క అభియాన్ కూడా జిల్లాలో ఇదే రీతిలో ఎస్సీ మోర్చా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్, కాంతి కిరణ్, చందు, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఫొటో01ఎన్‌జడార్152- అధ్యాపకులను సన్మానిస్తున్న దృశ్యం.

జూనియర్ కళాశాల అధ్యాపకులకు..

ధర్పల్లి : ధర్పల్లి జూనియర్ ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధుల నిర్వహిస్తున్న ఏడుగురు అధ్యాపకులు రెగ్యులర్ అధ్యాపకులుగా మారడంతో వారికి అభినందనలు తెలుపుతూ ప్రిన్సిపల్ రజియుద్దీన్ అస్లాం వారిని శాలువాలతో సన్మానించారు. గురువారం కళాశాలలో తరగతులు ప్రారంభయ్యాయని ప్రిన్సిపల్ తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలి



సిరికొండ : మండలంలోని గడ్కోల్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌ను నవయువ యూత్ సభ్యులు కోరారు. జిల్లా కేంద్రంలో జగన్‌ను గడ్కోల్ గ్రామానికి చెందిన నవయువ యూత్ సభ్యులు గురువారం కలిసి నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు గురించి వివరించారు. ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే తరపున ఎల్లవేళలా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని జగన్ హామీ ఇచ్చారని యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, మోహన్, శ్రీనివాస్, రఘురాజ్, స్వామి, ఫారూఖ్, సురేష్, రంజిత్, నరేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల రిలే దీక్షలు



నిజామాబాద్ అర్బన్ : ఈనెల 5 రుంచి మధ్యాహ్న బోజన కార్మికుల రిలే దీక్షలు చేపడుతున్నట్లు గురువారం ఏఐసీటీయూ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బైరి సాయమ్మ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కార్మికులకు సంబంధించిన బిల్లులు సుమారు రూ. 8 కోట్ల బకాయిలు ఉంటే ఎన్నిసార్లు ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహించిన అధికారులకు వినతిపత్రాలు సమర్పించిన నేటికీ రూపాయి చెల్లించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 2000 వేతనం పెంచుతున్నామని, మార్చ్ 2022 నుంచి వాటిని అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించినా నేటికీ అమలు కావడం లేదన్నారు. కోడిగుడ్ల ధరలు ఆకాశాన్ని తాకినా వాటికి సంబంధించిన డబ్బులు కార్మికులకు చెల్లించకపోవడం సరికాదన్నారు.



విద్యుత్‌దీపాలతో అలంకరించిన జిల్లా కోర్టు సముదాయం



డివైడర్ల మధ్య సెంట్రల్ లైటింగ్



ముస్తాబైన కేశాపూర్‌లోని రైతు వేదిక

దశాబ్దికి నగరం ముస్తాబు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్‌దీపాలతో అందంగా అలంకరించారు. అలాగే నగరంలోని ప్రధాన రహదారులపై ఉన్న డివైడర్ల మధ్య లైటింగ్, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. అమరవీరుల పార్క్‌ను అందంగా ముస్తాబు చేశారు. – సాక్షి ఫొటోగ్రాఫర్ నిజామాబాద్, నిజామాబాద్ సిటీ







విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న మున్సిపల్ కార్యాలయం, అమరవీరుల పార్క్, కలెక్టరేట్ చౌరస్తా

పార్టీ కార్యాలయాల్లో జెండావిష్కరణలు

- నేడు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆయా కార్యాలయాల్లో సంబురాలు

నిజామాబాద్ నాగారం : రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 8.50 గంటలకు బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బస్వాలక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో ఉంటుందని గురువారం ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

నిజామాబాద్ నాగారం : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రారంభ నేపథ్యంలో ఈనెల 2న (శుక్రవారం) జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు పీయూసీ చైర్మన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవన్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు.

నుడా కార్యాలయంలో..

నగరంలోని కంఠేశ్వర్‌లో ఉన్న నుడా కార్యాలయం ఆవరణలో నుడా చైర్మన్ చామకుర ప్రభాకర్‌రెడ్డి ఉదయం 8 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. నుడా పరిధిలో డైరెక్టర్లు, అధికారులు హాజరుకావాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

ఖలీల్‌వాడి : నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద ఉదయం 10.30 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ జెండా ఆవిష్కరణకు రాష్ట్ర, జిల్లా, అర్బన్ తోపాటు వివిధ శాఖల నాయకులు హాజరుకావాలని తెలిపారు.

సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

ఖలీల్‌వాడి : నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉదయం 7:30కు పోలీస్ కమిషనరేట్ ఆఫీస్‌లో 7:40కు, డీఐజీ ఆ ఫీస్‌లో 7:55 గంటలకు, సీపీ క్యాంపు ఆఫీస్‌లో 8:10కు, మారథాన్ మోమోరియల్‌వద్ద 8:40కు జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు ఇన్‌చార్జి సీపీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

క్యాస సంతోష్‌కు హరిదా కవిత పురస్కారం

నిజామాబాద్ సిటీ : నగరంలోని కంఠేశ్వర్‌కు చెందిన కవి, రచయిత, ఉపాధ్యాయుడు, క్యాస సంతోష్ కుమార్ 'హరిదా' కవితా పురస్కారం అందుకున్నారు. బుధవారం నగరంలోని లహరి హోటల్‌లో హరిదా రచయిత సంఘం 5వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సామరస్య జీవనంలో సాహితీవేత్తల కర్తవ్యం అనే అంశంపై కవిత గానం నిర్వహించగా క్యాస సంతోష్ కుమార్‌కు హరిదా రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, సంఘం సభ్యులు హరిదా కవితా పురస్కారం, శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. పురస్కారం అందుకున్న సంతోష్‌ను పలువురు ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు, పుర ప్రముఖులు, సాహిత్య రంగంలో సంతోష్ చేస్తున్న కృషిని కొనియాడుతూ అభినందించారు.



క్యాస సంతోష్ కుమార్‌ను సన్మానిస్తున్న హరిదా రచయితల సంఘం సభ్యులు

హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలి



నెహ్రూ పార్క్ వద్ద కూలీలకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో సుదర్శనం

నిజామాబాద్ సిటీ: స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హెచ్‌ఐవీ సేవలను వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో సుదర్శనం పేర్కొన్నారు. గురువారం నగరంలోని నెహ్రుపార్క్ అడ్డమీది కూలీలకు సంపూర్ణ సురక్ష హెచ్‌ఐవీ, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూలీల హెచ్‌ఐవీ స్థితిని తెలుసుకుని సురక్షితంగా ఉండాలని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన ఏఆర్‌టీ మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం సురక్ష హెచ్‌ఐవి, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం స్టాల్‌ను డీఎంహెచ్‌వో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సుధాకర్, జిల్లా టీబీ, హెచ్‌ఐవీ కో ఆర్డినేటర్ రవిగౌడ్, డీఆర్ఎస్ఈ కౌన్సెలర్ వరలక్ష్మి, మొయిజ్ అహ్మద్, ఆనంద్ సాగర్ గౌడ్, జీఎన్ఎం నీలిమ, కౌన్సెలర్ గౌతమి సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ...

నిజామాబాద్ నాగారం :స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య ఆధ్వర్యంలో గాంధీచౌక్ నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు హెచ్‌ఐవీ పరీక్షలు చేసుకోవాలని, ఈ సేవలను ఉచితంగా పొందాలన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో హెచ్‌ఐవీ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుద్దుస్, సుధాకర్, రవి, వరలక్ష్మీ, హైమద్, నీలిమ, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం భూమి చదును



మోపాల్ : మండలంలోని కంజర్ గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం ఒక ఎకరంన్నర భూమిని గురువారం చదును చేశారు. బుధవారం నుంచి ఇళ్ల స్థలాల పంపిణీ కోసం నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 71 మందికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే 65 మంది వరకు దరఖాస్తులు సమర్పించారు. మరో రెండు రోజుల పాటు దరఖాస్తులు స్వీకరిస్తామని సర్పంచ్ భరత్ తెలిపారు. నిరుపేదలు దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

తాడెంలో కంటివెలుగు శిబిరం ప్రారంభం



మోపాల్ : మండలంలోని తాడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ లతాభూషణ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని 18 ఏళ్లకు పైబడిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరం వారం రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ధీరజ్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా త్రిశక్తి ఆలయ విగ్రహాల ప్రతిష్ఠాపన



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ కాలనీలో శ్రీ రామదాసి సురేశ్ ఆత్మారాం మహారాజ్ ఆధ్వర్యంలో త్రిశక్తి ఆల య విగ్రహాల పున:ప్రతిష్ఠాపన మహోత్సవం హైందవ ధర్మ సేవా రత్న, దివ్య సంజీవని, హనుమాన్ అశ్రమ వ్యవస్థాపకులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం త్రిశక్తి అమ్మవారి మూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఏసీపీ కిరణ్‌కుమార్, పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజ లు నిర్వహించారు.

కంఠేశ్వర్ ఆలయ ఉద్యోగి మృతి



సత్యనారాయణ(ఫైల్)

నిజామాబాద్ సిటీ : నగరంలోని కంఠేశ్వర్ ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే సత్యనారాయణ బుధవారం అర్ధరాత్రి మృతిచెందారు. సత్యనారాయణ మెదడులో కంతి కావటంతో ఆరోగ్యం దెబ్బతినగా నెలక్రితం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ వ్యాధి నయం కాలేదు. చికిత్స నిమిత్తం డబ్బులు సరిపోకపోవడంతో ఇటీవలే నిజామాబాద్‌లోని ఆస్పత్రిలో చేర్పించారు. ఇక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవాదాయ సహాయక కమిషనర్ ఎన్ సుప్రియ, కంఠేశ్వర్ ఆలయం ఈవో వేణు, ఇతర సిబ్బంది వెంటనే ఆస్పత్రికి చేరుకుని ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మృతుడి భార్యకు కమిషనర్ అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ. 10 వేలు అందజేశారు. మృతుడి స్వస్థలం కామారెడ్డిలోని రామారెడ్డికి తీసుకెళ్లగా గురువారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఆయన మృతిపట్ల ఉమ్మడి జిల్లాల అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎన్ రాములు, ఎస్ సురేందర్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఉద్యోగుల సంఘం తరపున రూ. 5 వేలు మృతిచెందిన కుటుంబానికి



సత్యనారాయణ భార్యకు ఆర్థిక సాయమందిస్తున్న దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ సుప్రియ

ఏకచక్రేశ్వరాలయాన్ని పునర్నిర్మిస్తాం

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వ మందిరాన్ని దేవాదయ శాఖ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ స్తపతి వెంకటేశ్వర్లు గురువారం సందర్శించారు. ఆలయ ఆవరణలో తిరిగారు. ఆలయ పునర్నిర్మాణం, రాజగోపురాలు, ప్రకార మండపం, అన్నదాన సత్రం, కల్యాణ మండపం నిర్మాణ పనులకు ప్లానింగ్, ఎస్టిమేషన్ వేయడానికి వచ్చామని అసిస్టెంట్ స్తపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ అసిస్టెంట్ స్తపతిని ఘనంగా సన్మానించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,150	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	57,303	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	28	క్యాప్సికం	60	80
బెండకాయ	25	40	గాజరుగడ్డ	35	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	45	70
దొండకాయ	15	30	దోసకాయ	15	30
బిర్నీసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	35	50
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	నేను స్టూడెంట్ సర్ 10.30, 01.25,07.30,10.30 పరేషాన్- 4.30
స్క్రీన్-2	అహింస -10.30,04.15 మేమ్ ఫేమస్ 01.30,07.20 బిచ్చగాడు -2 10.30
స్క్రీన్-3	స్పైడర్ మాన్ 10.40,01.35,04.30, 10.40 - అహింస -07.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్పైడర్ మాన్ ఎక్రాస్(తెలుగు)10.30, 04.10 స్పైడర్ మాన్ ఎక్రాస్(ఇంగ్లీష్)01.05, 07.15,10.20
స్క్రీన్-2	జర హాట్‌కే జర బాచకే(హిందీ-)-10.15 ఫాస్ట్ ఎక్స్ -3డీ (ఇంగ్లీష్) 01.10 పరేషాన్- 4.10 2018 -07.05-మేమ్ ఫేమస్ 10.15
స్క్రీన్-3	అహింస -9.50 10.30 2018-1.15 బిచ్చగాడు-2 -4.25 నేను స్టూడెంట్ సర్ -7.40
స్క్రీన్-4	నేను స్టూడెంట్ సర్ -11.10 చక్రవ్యూహం -4.55 జర హాట్‌కే జర బాచకే(హిందీ) -2.00 7.25 10.20
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	అహింస
లలితామహల్	నేను స్టూడెంట్ సర్
విజయ్	2018(తెలుగు)

బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలి



నగరంలోని ధర్నాచౌక్‌లో బీజేపీ ఎంపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి : మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద గురువారం బ్రిజ్ భూషణ్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) జిల్లా బాధ్యులు వి ప్రభాకర్ మాట్లాడుతూ ఢిల్లీలో మహిళా రెజ్లర్లపై కేంద్ర పోలీసు బలగాల నిర్బంధాన్ని, ధమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. క్రీడాకారిణులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చేయాలని, బాధ్యతల నుండి తొలగించి, చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సురేష్, పి వెంకటేష్, ఎం సుధాకర్, నూర్జహాన్, గోవర్ధన్ నర్సింగ్ రావు, సుజాత, సాయగౌడ్ తదితరులున్నారు.

కరెంట్ పోయిందా.. సిగ్నల్ గోవిందా!

- డొంకేశ్వర్‌లో మొరాయిస్తున్న బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్
- అత్యవసర సమయంలో సిగ్నళ్లు లేక పరేషాన్
- సమస్యను పట్టించుకోని అధికారులు

డొంకేశ్వర్(ఆర్మూర్) : డొంకేశ్వర్ మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ మొరాయిస్తోంది. కరెంట్ పోతే చాలు సెల్‌ఫోన్లలో సిగ్నల్ ఉండడం లేదు. బ్యాటరీ బ్యాకప్ లేక గత ఐదేళ్లుగా కేవలం కరెంట్ సరఫరా ఆధారంగానే సెల్ టవర్ నడుస్తోంది. వర్షా, ఎండాకాలంలో కరెంట్ కోతలు అధికంగా ఉండడంతో సిగ్నళ్ల సమస్య తీవ్రంగా మారుతోంది. సంబంధిత అధికారులు మాత్రం సమస్యను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ డొంకేశ్వర్‌లో 30 ఏళ్ల క్రితం సెల్ టవర్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ఇదే తొలి టవర్ కావడంతో డొంకేశ్వర్‌తో పాటు చుట్టుపక్కల రెండు,మూడు గ్రామాల ప్రజలు కూడా బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులను కొనుగోలు చేసి వాయిస్‌కాల్, ఇంటర్నెట్ సేవలు పొందుతున్నారు. దాదాపు 1,500 మంది వినియోగదారులుండగా, బ్రాడ్ బ్రాండ్ కనెక్షన్లు సైతం ఉన్నాయి.

మండల వాసులు నమ్మకంతో ఏళ్ల తరబడి బీఎస్ఎన్ఎల్‌ను వాడుతున్నారు. కానీ, గత నాలుగైదేళ్లుగా సెల్ టవర్ సతాయిస్తోందని, కరెంట్ పోతే సెల్‌ఫోన్లలో సిగ్నళ్లు ఉండడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. అత్యవసర సమయంలో కాల్స్ మాట్లాడలేకపోతున్నామని, ఇంటర్నెట్ సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నా మని వాపోతున్నారు. ఒక్కోసారి కుటుంబ సభ్యులతో మాట్లాడలేని పరిస్థితి ఏర్పడుతోందని చెప్ప న్నారు. కరెంట్ పోతే బ్యాంకుల్లో కూడా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతున్నాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు సక్రమంగా లేకపోవడంతో వినియోగదారులు వేరే నెట్‌వర్క్‌కి మారుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని మండలవాసులు కోరుతున్నారు.



డొంకేశ్వర్ మండల కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్

తృణధాన్యాలపై అవగాహన ర్యాలీ



రుద్రూర్ : రుద్రూర్ మండలం అక్బర్‌నగర్ గ్రా మంలో గురువారం ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో తృణధాన్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అక్బర్‌నగర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకలు మాట్లాడుతూ తృణ ధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. తృణ ధాన్యాల్లో మంచి పోషకాలు ఉంటాయని, వ్యాధులను ధరి చేరనీయవన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల కు చాలా మంచివని అన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ ఆర్ స్వామి, అసిస్టెంట్ ప్రొ ఫెసర్లు ప్రశాంతి, సమ్రిన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబు : 7997958181
ఆర్మూర్ ఎ. శివ : 9848956776
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899